# MASTER C.V.V.

**_B.R.T.R. Yoga Samacharam No. 6 - 10_**

Editor : ***P.S.R. Sarma***

Associate Editors :

***R. Krishna Murthy, J. Narayana Murthy***

## CONTENTS

కీర్తిశేషుడు జొన్నలగడ్డ కృష్ణమూర్తి............................ 2

థియరి నోట్సు – 5వ భాగము .............................. 3

సాధకులకు శుభవార్త....................................... 13

యోగ విషయము – ఉపన్యాసము ......................... 15

2010 లోటస్ కాంగ్రిగేషన్ మరియు సహస్రాబ్ది

సంవత్సర ప్రార్థనా సమావేశములు ........................ 24

M.T.A. Letters .................................................... 26



C.V.V. (November '10).p65 Shreesai Graphics Proofs 1

**కీర్తిశేషుడు**

**జొన్నలగడ్డ కృష్ణమూర్తి**

జగమెరిగిన సాధక శ్రేష్టుడు శ్రీ జొన్నలగడ్డ కృష్ణమూర్తి నవంబరు 27, 2010 రాత్రి 10-00 గంటలకు స్వర్గస్థులైనారని తెలియచేయటానికి చింతిస్తున్నాం. గురు సన్నిధిన వారి జీవితాశయమును నెరవేర్చు కొనగలరని ఆశిద్దాం. వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి.

**– ఎడిటర్**

*గమనిక :*

**చిరునామా మార్పు**

***పి.ఎస్.ఆర్.శర్మ***

***భృక్తరహిత తారక రాజయోగ సమాచార కేంద్రము***

*23-19-2 (upstairs), జల్లావారి వీధి,*

*సత్యనారాయణపురం,*

*విజయవాడ – 11.*

*సెల్ : 98495 30824*

# యోగస్కూల్ - ఒంగోలు

## థియరి నోట్స్

(గత సంచిక తరువాత భాగము)

**5వ భాగము**

ఆరిజిన్ పైన ఉన్నది (Top) క్రింద నేనున్నాను. (మాస్టర్)

నేను శాశ్వతత్వము పొందినాను. Top కు కూడ శాశ్వతత్వము ఇచ్చినాను. (I have given eternity to the top) పైన క్రింద కూడ Eternity) శాశ్వతత్వము కలిగియున్నవి. ఇంత ధైర్యముగ నన్ను గురించి చెప్పుచున్నాను. నా స్థితి, నా శక్తి ఇప్పటికైనా అర్థమయిందా? స్వామి (K.M.) పైనున్న ఆరిజిన్ కలిసి పని చేయుచున్నారు. మీరందరు వృత్తములోని వ్యాసార్ధములు. శరీరమును వదలిన తరువాత వారి స్థానములో మమ్ములను (మీడియములను) నిలిపినారు. ఈక్రింది చిత్రమును గమనించండి. ఈ విషయము తేటతెల్లమవుతుంది.




$M_1$, $M_2$ etc మీడియములు ఇప్పుడు ఒక పిరమిడ్ ఆకారముగా మీడియములందరు స్వామి (s) యొక్క కార్యమును



C.V.V. (November '10).p65 Shreesai Graphics Proofs 2

నిర్వహించుచున్నారు. వీరే $M_1$, $M_2$, $M_3$.... వీరందరు పైనున్న మాస్టర్ నుండి సూర్యకిరణముల వలె భూమిపై నున్నారు. మీడియములందరు సమానులే. ప్రతివారు మాస్టర్ అంత గొప్పవారే. (నేను తప్ప) నేను శూన్యము (Nothing) ఇలా ఎందుకంటున్నానంటే వారు (స్వామి, నన్ను ఎన్నుకొని (Choose చేసుకొని) నా ద్వారా పని చేయుచున్నారు. వారు జీవించి యుండగనే తనను తాను విభజించుకొని (కరిగిపోయి) స్థిరపడి నారు. మనము ఇచ్చే ఆలోచనలు (సంకల్పములు) ప్రార్థనా పూర్వ కముగా నుండవలెను.

......

నిప్పులపై నడవటం అనేది అసాధ్యమేమి కాదు. కొంత ఆదుర్దా ఉండవచ్చు. ఏ ప్రమాదము జరుగదు. కొంతమంది సాధకులకు ఈ అనుభవము (experience) ఉన్నది.

.........

అధో కుండలినిలో జరిగే వర్కింగ్ పైనుండి అది గ్రహించు మాస్టర్‌గారి గ్రేస్ (కరుణ లేక శక్తి) ను బట్టి ఉండును. సాంకేతికంగా చెప్పాలంటే, వర్కింగ్‌కు రిసీవ్ చేసికొనే గ్రేస్‌కు ఉన్నది డైరెక్ట్ ప్రొపోర్షన్ విలోమ నిష్పత్తి అనగా ఒకదానిపై ఒకటి ఆధారపడి, ఒకటి ఎక్కువైతే రెండవది ఎక్కువకావటం, ఒకటి తక్కువైతే రెండవది కూడా తగ్గటం ఇలాగన్న మాట.

......

1910లో యోగము ప్రారంభమైనది. 1912 వరకు మాస్టర్‌గారు మదర్‌ను ట్రాన్స్‌లో ఉంచి ప్రయోగములు చేశారు. ట్రాన్సులో ఆమె ద్వారా బహిర్గతమైన విషయములను, తన

అనుభవములతో సరిచూచుకొనిరి (verification) 1913 నాటికి 'శిశు జననము' (మానవ సృష్టి రహస్యము)ను పరీక్షించి సరిచూచుకొనటం జరిగింది. ఇట్లే 64 ప్లానెటరి ప్రిన్సిపుల్స్‌ను కూడ టెస్ట్ చేసి, రూఢిపరచుకొనిరి. 'భృక్త' తన కుమారునిగా జన్మించినపుడు వానిలో ఈ ప్రిన్సిపుల్స్ పని చేయించినారు. మొదట 'నూరు' ప్రిన్సిపుల్స్ వర్కు చేయించాలనుకున్నారు. కాని కొన్ని కారణముల వలన అలా జరుగలేదు. 'భృక్త' జన్మించినపుడు శరీరమంతా నీలవర్ణముగా నుండెను. అందరు అది ఒక జబ్బు అనుకొనిరి. మాస్టర్‌గారు వారిని వారించిరి. 1918 నుండి మాస్టర్ గారి జీవితములో నూతన ఘట్టమారంభమయ్యెను. తానే పరబ్రహ్మమనే విషయము అనుభూతమైనది. ప్యూర్ మెర్రి లైఫ్ – వారిలో మొదటిసారిగా అనుభవములోనికి వచ్చింది. (23.7.1918 – సా॥ 3.00) ప్రారంభమై 20 సం॥లు గడిచింది (1930). ఒక్కొక్క సంవత్సరము గడుస్తున్నకొద్దీ మీలో ఏమి డెవలప్‌మెంటు వస్తున్నది గమనించారా? అలాగే నాలో యోగ ఎలా వర్కు చేస్తున్నది నా డెవలప్‌మెంటు ఇది కూడ మీరు గమనించ కలిగియుండాలి. ప్రపంచములో కూడ గత 10 సంవత్సరములలో అనేక మార్పులు జరిగినవి, జరుగుచున్నవి. వాటిని కూడా గమనించాలి. అనేక దేశములలో రాచరికం (Monarchy) అంతమయి ప్రజాస్వామ్య ప్రభుత్వములు ఏర్పడినవి. ఈ పరిస్థితులు చూస్తుంటే భూమిపై ఇక రాజులుండరని, తానొక్కడే ఈ విశ్వానికంతకు స్వామి (రాజు)నని, మాస్టర్‌గారు మనకు తెలియచేస్తున్నట్లనిపిస్తున్నది.

.........



C.V.V. (November '10).p65 Shreesai Graphics Proofs 3

1938 నాటికి మాస్టర్‌గారు (యం.యన్.గారు) పూర్ణ పురుషులైనట్లున్నది. అప్పటినుండి గ్రహముల ప్రభావము వారిపై లేదు. మెర్రిలైఫ్ కూడా అనుభవమైనది. 1938 నాటికి వారి జాతకములో కుజుడు – గురుడు 10వ స్థానములోనున్నారు అనగా ఇది మెరిడియన్ స్థితి.




విక్రమ నామ సంవత్సరము = V క్రమం. చిత్రభాను = చిత్ర + భాను స్వభాను – Self Sun. యం.యన్.గారు ఒంగోలులో యోగస్కూలు ప్రారంభించిన ఆరవ సంవత్సరములో 1927 + 6 = 1933లో తాను "పురుషుడ"నైతినని ప్రకటించుకొనెను.

C = SEE = 19 + 5 + 5 = 29 – (S – 19E = 5 E – 5)

(ఆంగ్ల వర్ణమాల అక్షరముల వరుస సంఖ్య ప్రకారము)

V = V = 5 (రోమన్ అంకె V = 5)

V = WE = 23 + 5 = 28

New Moon = New Mind

## మైత్రి

మైత్రి అంటే ఏమిటి? – బుద్ధి కుశలతతో కూడిన సహకారము. నిజమైన మిత్రుని సమక్షములో హాయిగొలుపు వైబ్రేషన్స్ ప్రసారమవుతుంటాయి. ఈ విషయము జాగ్రత్తగా గమనిస్తే మీకు అర్థమవుతుంది.

డెత్ ప్రాక్టీస్ – మరణానుభవమును కలిగించు ప్రాక్టీసు (ప్రార్థన) – నెం.59 – D Course ('డి' కోర్సు ప్రార్థన – "డెత్ ఇన్నర్ కఫా ఫైండ్ ఎలౌ అండ్ టేక్" (Death inner caffa find allow and take") ఈ ప్రార్థన ప్రాక్టీసు చేసినపుడు, మీరు వర్కింగ్‌ను జాగ్రత్తగా పరిశీలిస్తే 1) గుండె కొట్టుకొనటం ఆగిపోతుంది.
2) శ్వాసక్రియ ఆగిపోతుంది
3) పొట్ట ముందుకు ఉబ్బుతుంది.
ఇవన్నీ జరుగుచున్నా మనకు 'ఎరుక' (consciousness) ఉంటుంది. Wise Love - విచక్షణతో కూడిన ప్రేమ నీ జీవితమునే కనుముందుకు నడిపే చుక్కాని కావాలి. నీవు ప్రతి విషయములోను ఉన్నత స్థితిని చేరుటకు ఆశించాలి. కృషి చేయాలి. ఉదా॥ ధన సంపాదన (Rich in Money), ప్రేమ (Rich in Love), ఆలోచనలు (Rich in Thoughts).

27-8-31 :




* ఇంతవరకు జరిగిన సృష్టి అంతా ఈ క్వార్టరులోనే జరిగింది.

1) 12, 12, 12 2) 12, 12, 12, 12

అనంతాకాశమును విశ్వగోళముగా ఊహించుకొనండి. దీని కేంద్రము 1) ఒకటి. 1 నుండి ఒక అణువు బయలుదేరి ఉత్తర దిశగా పయనించి పరిధిపై '2' అను హద్దు ఏర్పరిచింది. అచటి



C.V.V. (November '10).p65 Shreesai Graphics Proofs 4

నుండి తిరిగి బయలుదేరినచోటికి '1' వద్దకు వచ్చింది. 1 నుండి ఈసారి దక్షిణ దిశగా పయనించి 2 వద్ద ఒక కార్డినల్ పాయింట్‌ను గుర్తించింది. (Marked a Cardinal Point). తిరిగి కేంద్రమునకు చేరి (1 వద్దకు) ఈసారి తూర్పుదిశగా పయనించి '2' అనే కార్డినల్ పాయింట్‌ని మార్కు చేసింది. ఆ తరువాత కేంద్రమును చేరింది (1 వద్దకు). పైన ఇవ్వబడిన చిత్రములో కుడివైపున పైభాగము (లంబకోణము) లేక క్వార్టర్ (Quarter) (వృత్తములో నాల్గవ భాగమును గమనించండి. ఇప్పటివరకు జరిగిన సృష్టి అంతయు దీనిలోనే జరిగింది. ఇదే క్వార్టర్ ప్రిన్సిపుల్. ఈ బ్రహ్మాండమును (వృత్తమును నిలువుగా విభజించు వ్యాసమును (Diameter) ట్రాన్స్ వాల్ లేక యాడమెంటైన్ వాల్ అందురు (Adamentine Wall). దీనికి ఎడమ వైపున నున్నదంతా ప్లెంటి ఆఫ్ ప్రాణ సైడ్ (Plenty of Prana side) మాస్టర్ గారి ప్రయోగము (experiment) కేంద్రము (1) నుండి అనంతమైన ఎడమ భాగములోనికి చొచ్చుకొని పోయి ఒక కార్డినల్ పాయింట్‌ను ఏర్పరచి తద్వారా ఎడమ భాగములో కనెక్షన్ ఏర్పరచుటయే. ఇంతవరకు ట్రాన్స్‌వాల్‌ను చొచ్చుకొని ఆవలవైపునకు ఎవ్వరును వెళ్ళియుండలేదు. మాస్టర్‌గారి ఈ ప్రయోగము ఇంకను పూర్తికాలేదు. యోగ ప్రారంభమున మాస్టర్‌గారు మదర్‌ను ట్రాన్సులోనికి పంపి విషయ సేకరణ చేసినారు. ఈ పని తాను చేయవచ్చును కదా? ఆమెను పంపటం దేనికి? ఒకవేళ మాస్టర్‌గారు తానే స్వయముగా హయ్యర్ లెవెల్స్‌కు వెళ్లినారనకుందాము. వారిని భౌతిక శరీరములోనికి రప్పించు పని ఎవరు నిర్వహించకలరు? కనుకనే తాను భూమి మీద ఉండి

మదర్‌ను పంపి ప్రయోగము కొనసాగించిరి. ఒకవేళ వారే వెళ్లినట్లయితే వారిని భౌతికమునకు రప్పించుటకు కనీసము 49 మంది అర్హులైన వ్యక్తులు ఇక్కడ ఉండి వారి సంకల్పముతో మాస్టర్‌గారిని క్రిందికి రప్పించవచ్చును. యాస్ట్రల్‌కు ఫిజికల్‌కు మధ్య అతిసూక్ష్మమైన సిల్క్‌దారము వంటి కనెక్షన్ ఉంటుంది. ట్రాన్స్‌లోనికి పంపాలంటే ఈ కనెక్షన్ తొలగించాలి. ట్రాన్సులోనికి పోయిన మాస్టర్‌గారిని క్రిందికి రప్పించాలంటే అపుడు 49 మంది అర్హులైన యోగ సాధకులు లేరు. మాస్టర్‌గారు స్థూలమును వదలివెళ్లిన తరువాత, యాడమెంటైన్ వాలును చొచ్చుకొని ఎడమ భాగమునకు (పడమర వైపునకు) ఆవైపున '2' అనే కార్డినల్ పాయింటును ఫిక్స్ చేయటానికి వెళ్లియున్నారు. బహుశా ఈపాటికి ఆ పని పూర్తి చేసి సెంటర్‌కు (1)కి తిరిగి వస్తూ ఉండవచ్చును. త్వరలోనే రాగలరు. (Return of the Master). మాస్టర్‌గారు స్థూలశరీరము వదలునాటికి జరిగిన కార్యక్రమము నంతటిని సంఖ్యలలో తెలియచేస్తే చిత్రములో చూపబడిన విధముగా 12, 12, 12, 1 అవుతుంది. ఈ 7 అంకెలు ఫిజికల్ పర్‌ఫెక్షన్‌కు చిహ్నము 8 అంకె 2న మాస్టర్‌గారు చేరినారా లేదా? అక్కడకు చేరి '2' పాయింటును ఫిక్స్ చేసి తిరుగు ప్రయాణము ప్రారంభించినారా లేదా? మనకు తెలియదు. యాడమెంటైన్ వాల్‌కు ఎడమవైపున జరిగిన జరుగవలసిన వర్కు అంతా ఊహ మాత్రమే! (Imaginary). ఈ ప్రయోగము పూర్తి ఐతే నాల్గు కార్డినల్ పాయింట్స్ మార్కు చేయబడినట్లే. మన యోగము పర్‌ఫెక్షన్ స్థితికి సమీపించినట్లే. కనుక మనము ఈ ఎనిమిది అంకెల లిమిట్ నెం. 1



C.V.V. (November '10).p65 Shreesai Graphics Proofs 5

ప్రాక్టీస్‌ను పూర్తి చేయాలి. (12, 12, 12, 12) – అనగా 1 కోటి 21 లక్షల, 21 వేల రెండు వందల పన్నెండు).

N.B. : కనీసము మొదట చెప్పబడిన 7 అంకెలు 12, 12, 12, 1 (పన్నెండు లక్షల 12 వేట నూట ఇరవై ఒకటి) నెం. 1 పూర్తి చేసి ఫిజికల్ పర్‌ఫెక్షన్ స్థితిని పొందటానికి ప్రతి సాధకుడు ప్రయత్నించాలి. ఇదే మాస్టర్ యం.యన్.గారను వారి వద్ద యోగములో చేరిన వారిని ఆదర్శ సాధకులుగా డెవలప్ కావటానికి సూచించిన నెం. 1 రహస్యము. కనుక నెం. 1 ఎన్నిసార్లు చేయాలి? ఆ సంఖ్యకున్న ప్రాముఖ్యత ఏమిటి అనే ప్రశ్నకు ఈ వ్యాసములో లభిస్తుంది. 8 సంఖ్యల నెం. 1 పూర్తిచేస్తే మాస్టర్‌గారు తెలియచేసిన 49 మంది అర్హుల స్థితికి చేరగలమేమో; యోగము త్వరలో పూర్తి కావటానికి సాధకులుగా మనము ఇవ్వవలసిన పూర్తి సహకారము మనము బాగా డెవలప్ కావటమే. ఏదియేమైనా మాస్టర్ గారు ఒక బ్రహ్మాండమైన ప్రయోగము చేస్తున్నారు. అందుకు సందేహము లేదు.

రబ్బర్ ప్రిన్సిపుల్ – మన శరీరమునకు ఎంత ఒత్తిడి (pressure, ఇచ్చినా అది లొంగిపోకుండా (yield కాకుండా) నిలబడాలి. నశించకూడదు. ఒత్తిడి శక్తికి తాత్కాలికంగా వత్తబడినా ప్రెజర్ ఆగిన వెంటనే శరీరము మళ్లీ యధాస్థితికి రావాలి. ఇదే రబ్బర్ ప్రిన్సిపుల్. ఈ ప్రిన్సిపుల్ నాలో గత 3 దినములుగా పని చేస్తున్నది. తరువాత తరువాత మీకు కూడా ఇది అనుభవములోనికి వస్తుంది. హయ్యర్ ప్లేను వర్కింగ్ ఫిజికల్ దాకా వచ్చినపుడే అది మీకు అర్ధమవుతుంది. ఒక సాధకుడు, అన్ని విషయములు తెలిసినా,

వానిని మనసులోనే ఉంచుకొని ఏమి తెలియనట్లు (సైలెంట్‌గా) ఉండటం చాలా కష్టము. డైరెక్ట్ లైను ప్రిన్సిపుల్ విశ్వములోనికి ప్రవేశపెట్టబడుటకు ముందు ఈ రకమైన వర్కింగు మొదటగా జీసస్ క్రీస్తులో జరిగింది. కనుకనే మన లైనులో క్రీస్తుకు ఉన్నత స్థానమున్నది. గౌతమబుద్ధుడు నిర్వాణిక్ ప్లేను వరకు అనుభవము పొందినాడు. కామెట్‌ను గురించి మరికొన్ని విషయములున్నవి. సింహరాశి, కన్యారాశులలో గురుగ్రహము ప్రవేశించినపుడు కామెట్ కనిపిస్తుందని కాక భుజందర్ నాడిలో చెప్పబడింది. కనుక 1932 – 34 ఆ ప్రాంతములో. దీనిని 'ధూమకేతు' అని కూడా అంటారు. ఆధ్యాత్మికముగా దీనికి 'సులోచన' అని పేరు హేలీస్ కామెట్ ప్రతి 75 సం॥ల కొకసారి వచ్చును. కనుక 1985లో ఇది తిరిగి రావలెను. కాని మన యోగ వర్కింగ్ వలన ఎప్పుడో జరుగవలసిన విషయములు ఇప్పుడే జరుగునట్లు చేయబడుచున్నవి. 75 సం॥లకు బదులు ట్రిపుల్ నుండి వచ్చు కామెట్ 1/3 సం॥లకే అనగా 75 సం॥లకు బదులు 25 సం॥లకే రావచ్చును. ఈ అంశము కూడ పైన చెప్పబడిన పిరియడ్ అనగా 1910 + 25 = 1935ను సూచించుచున్నది. కామెట్‌ను ముందుగా అబ్జర్వేటరీలోని శాస్త్రజ్ఞులు మాత్రమే యంత్ర సహాయముతో చూడగలరు. అది ఫిజికల్ లెవెల్‌లోనికి రావటానికి 9 నెలలు పడుతుంది. మన యోగము ప్రకారము యోగ డైనమో (గుడ్ డోమ్) మెంటల్ అరూపలో ఏర్పాటయినది. అచ్చటినుండి యోగ వర్కు జరుగుచున్నది. ఆ డైనమోకు ప్రతిరూపముగా భూమిపై కూడ ఒక వ్యక్తి డైనమోలాగా పని చేస్తుంటాడు. వారే మాస్టర్‌గారు.



C.V.V. (November '10).p65 Shreesai Graphics Proofs 6

మహాకుండలిని గోళాకృతిగానున్న విశ్వము (Universe) దీని అక్షము (Axis) పైన క్రింద కుండలినులు ఉన్నవి. అక్షమును 7 ప్లేన్స్‌గా విభజించు ఊహారేఖలు, అక్షము – ఖండించుకొను ఖండన బిందువుల వద్ద కూడా కుండలినులున్నవి.




వీనిని కార్డినల్ పాయింట్స్ అంటారు. ఈ ఏడు ప్లేన్స్‌లో అడుగున నున్నది 7వది ఫిజికల్ ప్లేను (ఈథరిక్ ప్లేను). ఒక్కొక్క ప్లేన్ తిరిగి 7 ప్లేన్సుగా విభజింపబడియున్నది. మన పూర్వులు 'ఆకాశము' అని వర్ణించబడినదంతా ఈ ఫిజికల్ ప్లేనును గురించియే ఫిజికల్ ప్లేన్‌లోని 7 ప్లేన్స్‌ను పురాణములలో సాంకేతికముగా సప్త సముద్రములని చెప్పిరి. పై చిత్రములో చూపబడినది. కుండలినుల స్థానములను పురాణములలో అష్టదిగ్గజములుగా చెప్పిరి. ఈ విశ్వ రహస్యములు కొన్ని దివ్యజ్ఞాన సమాజము వారికి (Theosophical Society) తెలియును. సృష్టి క్రమము, త్రిమూర్తులు, గ్రహములు, రాశులు (Hierachies) ఇవన్ని ఇన్ డైరెక్ట్ లైనుకు సంబంధించినది. మనది ఈ క్రమము కాదు. మనది డైరెక్ట్ లైను. దాని క్రమమిట్లున్నది.

మైనర్ ట్రిపుల్

↓

7 వైస్‌రాయిస్

↓

12 ప్లేనెట్స్

త్రిమూర్తి అనగా 'ట్రిపుల్' ఇది రెండు విధములుగా నున్నది. మేజర్ ట్రిపుల్ (ప్రతి) మైనర్ ట్రిపుల్ = ద్విపతి. మైనర్ ట్రిపుల్ విశ్వములో నిర్వాణ ఘట్టములో నున్నది. దివ్యజ్ఞాన సమాజ స్థాపకులలో ఒకరైన H.B. బ్లావెట్స్కీ – మైనర్ ట్రిపుల్ నుండి సృష్టి క్రమములో భూమిపై మానవుని అవతరణ వరకు గల వివరములన్నింటిని విపులీకరించినారు. ఇందు 'H.P.B.కీ' అను సూత్రమును గురించి మన మాస్టర్‌గారు కూడా తెలిపియున్నారు 'అనిబిసెంట్' వ్రాసిన 'PEDEgree of MAN' (పెడిగ్రీ ఆఫ్ మేన్) అను పుస్తకములో మానవుని ఆవిర్భావ చరిత్ర అంతయు వివరింపబడియున్నది.

## సాధకులకు శుభవార్త

మన యోగ సాధకులలో గురుదేవులు శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి గారిని గురించి తెలియని వారుండరు. శ్రీ శాస్త్రి గారు తీవ్రమైన అనారోగ్యముతో బాధపడుచు జీవితముపై విరక్తి చెందిన రోజులలో మాస్టర్‌గారి సంకల్పము వలన కుంభకోణము వెళ్లి 1916లో భృక్తరహిత తారక రాజయోగమున చేరిరి. యోగములో చేరిన తరువాత వారు సంపూర్ణమైన ఆరోగ్యమును పొంది జీవితాంతము మాస్టర్‌గారి యందు యోగము నందు అచంచలమైన భక్తి విశ్వాస



C.V.V. (November '10).p65 Shreesai Graphics Proofs 7

ములతో యోగసాధన చేసిరి. యోగములో చేరిన అనతి కాలములోనే అనేకమైన దివ్యానుభూతులు దివ్యశక్తులు పొందిరి. వీరు బహుకాలము మద్రాసులోను, 1940 నుండి, 1950 వరకు తిరుపతిలోను ఉద్యోగ ధర్మమును నిర్వర్తించిరి. వీరు యోగ ట్రీట్‌మెంట్ ద్వారా అనేకమంది వ్యాధిగ్రస్తులకు పూర్ణ స్వాస్థ్యమును చేకూర్చిరి. రోగ విముక్తులైన వారు మాస్టర్‌గారి యోగమును సాధన చేసెడివారు. శాస్త్రిగారు ప్రతిరోజు సాయంత్రము 6 గంటల ప్రార్థన తరువాత యోగమును గురించి ఉపన్యసించెడివారు. వారి శిష్యుల సాధక బాధకములను తరచు తెలుసుకొనుచు లేఖల ద్వారా యోగమార్గ నిర్దేశము చేసెడివారు. ఆంధ్ర దేశములో మన యోగమునకు బహుళ ప్రాచుర్యము కల్పించిన ప్రముఖులలో వీరొకరు. వారి అనంతరము వారి కుమారులు, శిష్యులు, శాస్త్రి గారు, యోగమునకు తెలుగు వాఙ్మయమునకు చేసిన సేవలను అందరికి తెలియచేయుటకై "వేటూరి ప్రభాకర శాస్త్రి మెమోరియల్ ట్రస్టుగా" నేర్పడి "మణిమంజరి" అను షాణ్మాసిక పత్రికను నిర్వహించిరి. ఈ పత్రికలలో శాస్త్రిగారి రచనలు యోగమును గురించి వారు వ్రాసిన వ్యాసములు, ప్రార్థనానంతర ప్రసంగములు, శిష్యులకు వ్రాసిన లేఖలు, ప్రత్యుత్తరములు, వారి డైరీలలోని అంశములు, వారి బహుముఖ ప్రజ్ఞను తెలుపు విషయములు పరిశోధనా వ్యాసములు, తెలుగు సార్వస్వతమునకు వారొనరించిన సేవలు మొదలగు విషయములు పొందుపరచబడినవి. సత్యయోగ సాధకుల ఉపయోగార్థము మాస్టర్ సీ.వీ.వీ. "సత్యయోగ సాధక ట్రస్ట్" (Hyderabad) వారు 1980–86 మధ్య కాలములో

"వేటూరి ప్రభాకర శాస్త్రి మెమోరియల్ ట్రస్ట్" వారు ప్రకటించిన "మణిమంజరి"ల (పుస్తక రూపములోనున్న పత్రికలు)లోని యోగ విషయికమైన వ్యాసములను, రచనలను క్రోడీకరించి శ్రీ వేటూరి ఆనందమూర్తి గారి సౌజన్యముతో "ప్రజ్ఞా వికాసము" గురుదేవులు వేటూరి ప్రభాకర శాస్త్రి గారి యోగ ప్రభ" అను పేర పుస్తకమును అచ్చొత్తించి ఇటీవల అక్టోబర్ 2, 3 తేదీలలో కుంభకోణములో జరిగిన "శతాబ్ది సహస్ర సాధక ప్రార్ధనా సమావేశములు" జరిగినప్పుడు విడుదల చేసిరి. యోగ సాధకులందరు తప్పక చదువదగిన, 330 పేజీల ఈ పుస్తకము వెల రూ.125/-.

**పుస్తకముల ప్రాప్తిస్థానము :**

శ్రీ R.S.P. శాస్త్రి
H.No. 16-2/836/26, మాధవ్ నగర్,
హైదరాబాద్ - 500 059.
Ph : 24160137, Cell : 97041 73008.

పుస్తకములు కావలసిన వారు స్వయముగా వీరిని కలిసి కాని లేక పుస్తకము వెలతోపాటు రూ.25/- మనియార్డర్‌గా గాని బాంకు డ్రాఫ్ట్‌గా గాని పంపిన యెడల కొరియర్ ద్వారా పుస్తకములు వారికి పంపబడును. **- ఎడిటర్**

యోగ ప్రభ

## యోగ విషయము - ఉపన్యాసము

(6-8-47 నాడు ప్రార్ధనానంతరము గురుదువులు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారొసగిన ఉపన్యాస పాఠాన్ని సేకరించి దయతో మాకు అందచేసిన వారు యోగమిత్రులు శ్రీ కొత్త వేంకటేశ్వరరావు గారు. వారికి మా కృతజ్ఞతలు - సం॥)



C.V.V. (November '10).p65 8 Shreesai Graphics Proofs

6-8-47 ఉదయము గుంటూరు నుండి శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ గారి వద్దనుండి శ్రీ గురుదేవుల కొక జాబు వచ్చింది. దానిలో రాబోవు స్వాతంత్ర్య దినోత్సవము నాడు వారందరూ ప్రార్ధన జరుపుదురనియు, మీకూ వీలున్నచో నానాటి కచటికి రావలసినదనియు M.N.గారి కుమారుడు కూడా అపుడు ఉండినారు. వారు శ్రీ గురుదేవుల నిట్లడిగినారు. 'ఏమండీ మీరు తీరిక గల్గించుకొని ఆ gathering నకు వచ్చెదరా'?

**శ్రీవారి సమాధానము :** నేను కటిక్కని యిప్పుడే చెప్పటానికి సాధ్యము కాదు. యోచన చేసి చెబుతాను. గుంటూరులో ఇప్పుడేమి చేస్తారు?

**మై.న.కుమారులు :** Independence Course చేయదలచుకొన్నారు.

**శ్రీ గురుదేవులు :** అసలు మనమొక లక్ష్యము సిద్ధించు వఱకూ, ఆ లక్ష్య సిద్ధికై ప్రయత్నము చేయవలసినదే. లక్ష్యము సిద్ధించిన దానిని స్థిరముగా ననుభవించుటకై ప్రయత్నము చేయవలయును. అసలలాంటి కోర్కున్నదా?

**మై.న.కుమారులు :** Masters Courses లోనే అటువంటిది ఉన్నది కదా! యోగ మార్గము ప్రకారము Independence నకు వేరు అర్ధమున్నది. అది యింకా మనకు లభింపలేదు.

**మై.న.కుమారులు :** మనమంతా పోయినా మన తర్వాతి వాండ్లయినా స్థిరముగా నిలవడమునకు మార్గము చూపుటకు వీలుంటుంది కదా! శ్రీవారు, ఒక్కరు నిలిచి సర్వము నిర్వహిస్తారనే కదా చెప్పినది.

**శ్రీవారు :** తప్పు! అలా అనుకోవటం చాలా తప్పు.

**మై.న.కుమారులు :** శ్రీ C.V.V. వారు వారి శిష్యులలో ఒక్కడే నిలుస్తాడనీ, అందఱూ పోతారని అన్నారుట కదా!

**శ్రీవారు :** మాస్టరుగారు మొట్టమొదట డిసైపుల్సును ఇన్నియేట్ చేసినపుడు వారు అందఱు stand అవుతారనే కాని, పోతారని కాదు చేర్చింది. ఒకనాడు మేమందఱము అదుగో ఇదుగో పర్ఫెక్షన్ అని అనుకొంటూ ఏదో ఉబలాటపడుతూ ఉండగా సచ్చిదానంద స్వాములవారు శ్రీ మాస్టారుగారి దగ్గర నుండి వచ్చి ఇట్లనిరి. "ఒరే మీరేదో అనుకొంటున్నారు. తాను చేర్చిన డిసైపుల్స్‌లో నూటికి పదోవంతైనా పర్ఫెక్షన్ వేళకు నిలుస్తారా? నిలువవలెగదా అంటున్నారురా! ఇంకెంత కాలం గడవవలెనో! ఎన్ని మార్పులు జరగవలెనో!" అనిరి. అప్పుడు నేనెంతో కలవరపడితిని. ఆనాడో మర్నాడో శ్రీవారు ఉపన్యాసములో ఇట్లు చెప్పిరి.

ఇంతవఱకూ నేను మీకేమి జబ్బుచేసినా మందు పుచ్చుకోవద్దనీ, నాకు టిల్లిగ్రామో, జాబో వ్రాయవలసినదనీ తెలిపితిని ఇక నేనట్లు మీకు ట్రీట్‌మెంటు చేయవీలుండదు. మీ మంచి చెడ్డలు మీరే అనుభవిస్తూ చక్కదిద్దుకోవలసిందే. నేనిచ్చేదంతా ఇవ్వడం అయింది. నా మాటలన్నీ అవిశ్వాస్య ములుగా అబద్ధములుగా కూడా మీకు తోచే రోజులు వస్తవి. మందులే పుచ్చుకొంటారో మాకులే పుచ్చుకుంటారో ఏమి చేస్తారో మీ మనోనిబ్బరము ప్రకారము చేయండి. ఏమయినా రాబోయే ఆపత్సముద్రమును దాటుటకు మీకు నామీద నిర్వికల్ప ప్రేమ



C.V.V. (November '10).p65 Shreesai Graphics Proofs 9

భక్తివిశ్వాసములు నావగా ఉండును. మీ మనస్సు నాపై నిశ్చల విశ్వాసముతో ఉండగల్గుటకు నేడు కోర్సు ఇస్తున్నాను. ఇది చేయండి. రాబోయే చీకాకులలో నన్ను మీరు నిందించే స్థితి కూడా ఏర్పడవచ్చును. విశ్వాసమిత్రుడను గాను, దుర్వాసుడు గాను వర్తింపను. ఈ యోగమార్గంలో శపించడం అనేది ఉండనే ఉండదు. అంతా అనుగ్రహించడమే. ఈ యోగంలో Destructive Quality పని చేయదు. Creative Quality యే పనిచేస్తుంది. ఈ యోగంలోని వారంతా ఋష్య శృంగులుగా ఉండవలెను గాని దుర్వాసులుగాను విశ్వామిత్రులుగాను ఉండరాదు. ఇక మీద ఈ యోగంలో చేరినవారిలో ఎవరో కొందఱు Perfection కాలందాకా కంటిన్యూ కాలేకపోవడం మరణించడం సంభవిస్తుంది. వారెవరెవరో నేను చెప్పలేను, అది నాకే తెలియనియ్యలేదు. ఆ లిస్టు కావలెనని MTA ను అడిగినాను. "ఆ లిస్టు ఇయ్యను, నీవు దుఃఖపడుదువు. వారిని నీవిపుడు నిలుపగల్గిన స్థితి ఉంటే తెలియ గోరవచ్చును. అది ఇప్పుడు అసాధ్యము. కాననీవు తెలిసికో గోర వద్దు" అని బదులు వచ్చినది అని చెప్పిరి.

తర్వాత జరిగిన సందర్భములను బట్టి చూడగా అలాగు శరీరం విడిచిన వారిలో ముఖ్యులు వారే అయినారు. ఇంకెందరో అయినారు. వారన్నట్లుగానే అనేకుల భావాలు అనేక విధాలుగా మారను మారినవి. వారి శిష్యులలో ఒకరే నిలుస్తారని వారు తలచినారని కాని అట్లు చెప్పిరని గాని – అనుకొనేవాళ్ళు విషయమేమీ ఎఱుగని అసందర్భవాదులు.

రెన్నాళ్ళలో తాను ఫిజికల్ విడవడం జరుగుతుందనగా రాత్రి 10 గంటలవేళ పో॥ నరసింహం గారిని పిలిపించి శ్రీవారు ఇట్లు

చెప్పిరట. 'నరసింహం! ఆరంభంలో ఈ యోగసిద్ధి Sixteen లో జరుగుతుంది. వారిలో నీవొక్కడవు అని. దీనిబట్టి ఈ యోగసిద్ధి పదునాఱ్గురు శిష్యులకు కలిగిన తర్వాతనే లోకానికి వెల్లడి అవుతుందని తెలుస్తున్నది మరి ఇంకొక సందర్భంలో వారు అన్నది. "నేను ఇన్‌సియేషన్ చేసిన శిష్యులలో ఒక్కడైనా కడతేరితే లోకమంతా కడతేరినట్లే. అలాగు ఒక్కడైనా కడతేరే దెప్పుడా అని చూస్తున్నాను. నేనిక ఈ యోగసిద్ధినంతనూ మీ ద్వారానే లోకానికి వెల్లడింప వలసియున్నాను గాని నేనుగా చేసేదేమీ ఉండదు. నే చేసేదంతా మీ ద్వారానే" అన్నారు. ఈ మాటకు అందఱు చచ్చిపోతారు ఒక్కడు నిలుస్తాడు అని కాదు అర్థము. శ్రీ స్వాములవారితో పదింట ఒకపాలైనా నిలుస్తారా? నిలువవలె గదా అని అనుతాపపడ్డ సందర్భం అందఱూ జీవించియున్న కాలం. అది 1921 అని జ్ఞాపకం. దానికి నాకిటీవల శాస్త్రీయమైన సమన్వయము తోచి ఆశ్చర్యము గొల్పినది. అదేమిటంటే ఒకటి పదింటిదాకా రేడియేట్ చేయగలదు. నూఱు వేయింటిదాకా రేడియేట్ చేయగలదు. వేయి సర్కంఫరెన్సు అయితే దాని సెంటరు నూఱు – వెయ్యి సర్కంఫరెన్సుగా ఫారం చేయడానికి సెంటరులో నూఱు ఉండి తీరవలెను. మాస్టరుగారి శిష్యులు ఇప్పుడు కొందఱు శరీరం విడిచినా మళ్ళీ శరీరంలో అందఱూ నిలువగల్గుతారంటే శరీరంతో పదింట ఒకపాలు ఉంటేనే నిలువగల్గుతారు గదా! ఫస్టున stand అయ్యేవారు 16గురు అంటే ఆ తర్వాత వారూ మఱికొందరు ఉంటారన్న మాటే! ఏమయినా నూఱ్గురో, డెబ్భై అయిదుగురో అయినా పర్ఫెక్షన్ నాటికి డిసైపుల్స్ ఉండితీరాలి. వారు లోకము నంతను నిలువరింపగలగాలి.



C.V.V. (November '10).p65 Shreesai Graphics Proofs 10

అసలు ఇండిపెండెన్సుకు అర్థము 'ఇన్, డీప్, ఎండ్, సీ' అనగా లోపలికి లోపలికి చూచుకొంటూ పోయి బాటమ్‌లో ఈశ్వరుని గుర్తించడము.

ఆ స్థితిని పొందడమునకు గాను మన దృష్టిని అంతనూ సెంటరుకు ఫోకస్ చేసుకొంటూ పోవలయునే కాని అక్కడా ఇక్కడా gathering లేమిటి. సెంటరు ఫారమేషన్ అయిన తర్వాత విశ్వమంతా stand అయినట్లే. అప్పుడు అనేక వ్యవహారములకు అనేక సెంటర్లు ఫారం కావలసి ఉన్నవి. బాపట్లలోనూ గుంటూరులోనూ, రేపల్లెలోనూ మీటవుదామని సత్యనారాయణ ప్రభృతులు జాబు వ్రాస్తే నేను రానని సెంటరుకే వెడతానని బదులు వ్రాస్తిని. సెంటరు అయిన కుంభకోణము మీదికి దృష్టిని కేంద్రీకరింపజేయకుండా ఇదేమిటి. ఏ ఒకడయినా సర్కంఫరెన్సు నుండి సెంటరును బోర్ చేసుకుంటూ పోయి చూడగల్గితే ఇంకా తనతోపాటు ముగ్గుర్ని కూడ చేర్చుకొని నలుగురయి సెంటరును ఫిక్సు చేయగల్గుతారు. ఆ నలుగురు నాల్గు నాలుగులను 16 గురను సెంటరుకు చేర్చుకోవడంలో నాలుగుచుట్లూ కుండలినికి ఫారమయి ఫోర్తు డైమెన్షన్ వర్కు సాగి శిష్యులందఱు, తర్వాత లోకమంతా, ఉద్ధారం పొందడం జరుగుతుందనుకొంటాను.

దీని కించుక వివరణములు : సృష్టి, స్థితి, సంహారములు; భూత, వర్తమాన, భవిష్యత్తులు; ధర్మార్థ కామములు, ధాతువర్గ వృక్షవర్గ జంతువర్గములు; అడ్డం, దిగటం, నిలువు అనే మూడు డైమెన్షన్‌లు దాటి నాల్గవ డైమెన్షన్ నిత్యత, అనంతత, మోక్షము, మానవ వర్గము, సర్వత అనేవి పరిపూర్తి చెంది ప్రణవ

స్వరూపమయిన అకార ఉకార మకారములు సివివి అయి ఇంకో అరమాత్రకాలము ఇంకో డెసిపిల్ నామాకరము కలియడమే ఫోర్తు డైమెన్షన్ వర్కు పూర్తికావడము. ఇప్పుడు ఫోర్తు డైమెన్షన్ వర్కు జరుగుతూనే ఉందిగాని అది ఇంకా వ్యక్తత పొందలేదు.

అసలు Mother నే మాయావరణ మావరిచిందంటే మనమాట సంగతేమిటి? ఆమెగారు మద్రాసులో ఉందామనుకోవడమేమిటి? ఈ భావంతో ఉంటే ఆమెగారికి శాంతి కల్గునా? P.N. ఇంటికి పోయేటప్పటికి ఆయనకామెతో మాట్లాడుటకు సాధ్యము కాకపోయినది. నారాయణ అయ్యర్ ఇంటికి పోతే ఆయనకు జబ్బు వీటన్నింటితో నామెగారక్కడ కొన్ని గంటలకంటే ఉండలేక కుంభకోణముకు వెళ్ళేటట్లు చేయగల్గిన శక్తి ఎవరిది? మాస్టరు శక్తి కదా! అట్టి శక్తిని గుర్తించకుండా, సరిగా దాని ననువర్తించక ఆ కుర్రవాణ్ణి (భృక్తను) హాస్పిటలులో చేర్చడమేమిటి? యోగమేమై పోయినట్లు? ఆమెగారే షేక్ అయితే ఇతరుల మాటలు చెప్పడమెందుకూ!

సెంటరును, తన్ను సరిగా రియలైజు చేసుకోవడమునకు సరియగు స్థితిలో నుండడము కోసమే కొన్నికొన్ని విషయాలలో కొందఱి కొందఱినిని గురించి తొందరపడింది. సమయము వచ్చినప్పుడు అదే అర్థమవుతుంది.

మదర్ పుట్టిన స్థలం మదరాసు, పెళ్ళి జరిగిన దీవూళ్ళో ఈ యింటిలో; కాపురము చేసినది కుంభకోణములో; కుంభకోణమును సెంటరుగా ఒక సర్కిల్‌ను గీస్తే ఈ వూరూ మదరాసూ సరిగా 150 మైళ్ళ దూరములో నున్నవి. నన్ననేకులు



C.V.V. (November '10).p65 Shreesai Graphics Proofs 11

బాపట్ల రమ్మన్నా రేపల్లే రమ్మన్నా నేనెక్కడికీ పోకుండా - కుంభకోణమునకు పోతే పోవలెను, లేదా నేనున్నచోటనే ఉండి ఏదైనా పొందవలెననే నమ్మకంతో నున్నవాడిని. ఈ మూడుచోట్లు ఆమె పుట్టిన, పెళ్ళి చేసుకొన్న, కాపురము చేసుకొన్నచోట్లు కాబట్టి యీ అవిట్టమునకు ఒక పూట మదరాసులో, రెండోపూట ఇక్కడా ఉండినాను. వచ్చే అవిట్టమునకు ఒక పూట మదరాసులో, రెండోపూట ఇక్కడా ఉండినాను. వచ్చే అవిట్టమునకు కుంభకోణమునకు వెళ్ళుతాను. ఏదైనా! ఎవరైనా పర్ఫెక్షను పొందిన వాళ్ళను చూడడమనేది మొట్టమొదట కుంభకోణములోనే అని నేననుకొంటున్నాను.

అందుకే మాస్టరుగారు కుంభకోణమును గూర్చి "ఒకవైపు మలస్థానము ఇంకోవైపు మూత్రస్థానము ఉన్న ఒక లోలెవల్‌లో కుంభకోణంలో బ్రహ్మము జోస్టు ఫాన్ రిపేర్ చేస్తూ కూర్చున్నదంటే దీన్ని ఎవరైనా నమ్ముతారా" అని నరసింహం గారితో అనిరి. దాన్ని శ్రీ నరసింహం గారొకప్పుడు చెప్పగా తోడ్తోనాకు వింత అర్థం గోచరించినది. దానినప్పుడే వెల్లడించితిని. మీ దగ్గర కూడా అది ఇదివరకే చెప్పితిని. అది ఆశ్చర్యము గొల్పే విషయము కాదా?

అప్పటికి కాస్మాస్‌లో అనేకమగు మార్పులు కలిగి తీరుతవి. అంటే ఇదివరకు బ్రిటీష్ వాళ్ళేవో కొన్ని లాస్‌ను ఏర్పఱచి యున్నారు. రేపీ డొమినియన్ అధికారము మన చేతికిరాగానే జవ్హారులాల్ ప్రధానిగా మన కనుగుణములగు క్రొత్త శాసనములు నేర్పాటు చేయించపోతున్నాడు. అందరికి సమానత్వం కల్గించుతాడు. అట్లా ఏ ఒక్కడు stand అయినా వాడొక్కడే ఆ

పదమున ఊగులాడే వాడుగా ఉండడు. లోకము నంతనూ stand చేయించగల శక్తి కలవాడుగా ఉంటాడు. క్రొత్త శాసనములెట్లా వస్తున్నాయి? బ్రిటీషువారూరకే మనకిస్తున్నారా? Independence ను మన స్వాతంత్ర్యేచ్ఛ అనే ప్రెషరున కాగలేక ఇస్తున్నారు. అట్లే ఈశ్వరుడు కూడా మన వత్తిడికి ఆగలేక మనకన్ని శక్తులూ కలిగేటట్లు చేస్తాడు.

అధికార ప్రదానమీ 15 నాటికే గాని పూర్తిగా రాజ్యాంగపు అన్ని శక్తులూ మనకు హస్తగతమయ్యేటప్పటికీ ఆరు మాసాలైనా పడుతుంది. అంతవరకు మనమూ పాడ్యమి నుండి అమావాస్యదాకా డిసెండయి అక్కడినుండి ఒక్కొక్క అణువుగా రైస్ అయి పూర్ణమికి కొంత కొంత గుర్తిస్తూ 48 మార్చి నాటికి ఆయిల్ పిక్చరును గుర్తించడమున కాధారమగు పాదములనయినా గుర్తించి తీరుతా మనే నమ్మకంతో ఉన్నాను. 47 ఆఖరు క్వార్టరు 48 ఫస్టు క్వార్టరులలో నీ రియలైజేషన్ అయి తీరవలెను.

Stand అయినవాడూ మనమందరమూ అయి మనకను గుణముగా కాస్మిక్ లాస్‌ను తయారు చేసుకోవలెను. అంతవరకూ మనకిచ్చిన చీటీ ప్రకారము మనము పోతూ ఉండవలసినదే. మాస్టరు డిసైపిల్స్‌లో 1/10 అయినా stand అయితే సెంటరు ఫిక్సయిన తర్వాత సర్కంఫరెన్సులో ఎన్నో సెంటర్లు ఫారమవుతవి. అట్లా ఫారం అయ్యే సెంటర్లలో గుంటూరు కూడా ఒక సెంటరు కావచ్చును. అలా ఫారమయ్యే సెంటర్లన్నీ మళ్ళీ సర్కంఫరెన్సులను ఫారము చేసుకొంటవి. సెంటరును రేడియేటు చేస్తుంది. అట్టి దానికిది సహాయభూతము కావచ్చు.



C.V.V. (November '10).p65 Shreesai Graphics Proofs 12

అసలింతకూ సరుకుండవలెను గదా! ఆ సరుకుండేటట్లుగా తయారయ్యేటందుకు ప్రయత్నం చేయాలిగదా! ఆ ప్రయత్నంలో ఉందాము.

(1980-86 ప్రాంతములో వేటూరి ప్రభాకర శాస్త్రి మెమోరియల్ ట్రస్టు వారు వెలువరించిన ఆధ్యాత్మిక వాఙ్మయ షాణ్మాసిక పత్రిక మణిమంజరి నుండి సంగ్రహింతుము.)

(శ్రీ వేటూరి ఆనందమూర్తి గారి సౌజన్యముతో...)

**సంపాదకులు.**

## 2010 లోటస్ కాంగ్రిగేషన్ మరియు సహస్రాబ్ది సంవత్సర ప్రార్థనా సమావేశములు

2010 అక్టోబరు 2 మరియు 3 తేదీలలో కుంభకోణంలోని రాయ కళ్యాణ మండపంలో జయప్రదంగా పూర్తి అయినాయి. దాదాపు 1250 మంది యోగమిత్రులు పాల్గొన్న ఈ సమావేశాలు అందరికీ సాధనాపరంగా ఎంతో సంతృప్తినిచ్చాయి.

అక్టోబర్ 2వ తేదీ శనివారంనాడు ఉదయం 6 గంటల జనరల్ ప్రేయరుతో కార్యక్రమాలు మొదలు అయ్యాయి. జనరల్ ప్రేయర్ మాస్టర్‌గారి మునిమనుమలు శ్రీ జయకుమార్ గారు నిర్వహించారు. గం.8.45 ని. నుండి 9.50 ని.వరకు మాస్టర్సు కోర్సు మొదటి భాగాన్ని గుంటూరు వాస్తవ్యులు శ్రీ రామమోహన రావు గారు నిర్వహించారు. ఐదు నిమిషాల విరామం తర్వాత గం.9.56ని. నుండి 10.44 వరకు మాస్టర్స్ కోర్సు రెండవ

భాగాన్ని హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ ఎ.రామరాజు గారు నిర్వహించారు. గం.10.50 ని. నుండి 11.00 వరకు శ్రీ జయకుమార్ గారు 'ప్రేయర్ ఫర్ మాస్టర్స్ ఫిజికల్ రిఅప్పియరెన్సు' నిర్వహించారు. ఆతర్వాత 11.50 దాక సీనియర్ సాధకులు శ్రీ షణ్ముగం గారు, శ్రీ ఎ.విద్యారణ్యులు గారు ప్రసంగించారు. గం.12లకు మెరిడియన్ ప్రార్ధన అనంతపురం వాస్తవ్యులు శ్రీ చక్కా రామచంద్రప్ప గారు నిర్వహించారు.

భోజన విరామం తర్వాత మధ్యాహ్నం గం.3.00 నుండి గం.4.03 ని. వరకు శ్యాటర్న్ రెగ్యులేషన్స్ కోర్సును జ్యోతినగర్ వాస్తవ్యులు శ్రీ ఎం.రాజారావు గారు, గం.4.10ని. నుండి 5.10ని. వరకు 13 ప్లానెటరి & 7 అడ్జస్ట్‌మెంట్స్ కోర్సును ఆదోని వాస్తవ్యులు శ్రీ శంకర్ రావు గారు నిర్వహించారు. గం.6.00 లకు సాయంత్రపు జనరల్ ప్రేయర్ శ్రీ షణ్ముగం గారు నిర్వహించారు. ఆ తర్వాత గం.7.00 నుండి 8.00 వరకు సీనియర్ సాధకులు ప్రసంగించారు.

అక్టోబర్ 3వ తేదీ ఆదివారంనాడు ఉదయం 6 గంటలకు జనరల్ ప్రేయర్‌ను శ్రీ జయకుమార్‌గారు నిర్వహించారు. టిఫిన్ విరామం తర్వాత గం.8.45 ని. నుండి 9.56 ని. వరకు మైత్రి లైఫ్ స్టేచు కోర్సును దేవరపల్లి వాస్తవ్యులు శ్రీ క.బ్రహ్మన్న గారు, గం.10.00 నుండి 10.35 వరకు ఎ.టి.ఎం. కోర్సును విజయవాడ వాస్తవ్యులు శ్రీ వెంకటేశ్వరరావు గారున్ను, గం.10.40ని. నుండి 11.00 వరకు M కోర్సును బళ్ళారి వాస్తవ్యులు శ్రీ సోమనాథ్ గారున్ను నిర్వహించారు.



C.V.V. (November '10).p65 Shreesai Graphics Proofs 13

# M.T.A. LETTERS

Dictated by M.S.

9-10 A.M. Kumbakonam,
16-2-11.

Alicone, comming .....

The question just applied is applicable only to the limit of our inner section but not to be let float in the public air. Who cooing cock could crape a trap but not to know the result perfect so stands our deforiaration. The one just mentioned was equally equally good and moderately developed to a certain limit of qualification. Masters being anxious and gracious to bless a common bliss upon the bliss upon the subject given a ....... investment one ....... individual and brought to a close touch with that which is undoubtedly better than those that rely on the principles past within that limit of the other society. As regards his ability he is of ordinary carrier but development of the above said is an imaginary supposition for the present. In order to satisfy for the futurity a hope have been allowed to rover the float to get a flight of future flying machine that would dazle the darting desire of the dressing.

The bright sun though bright in day light still dulls the dark of the day that wins day light. Fore to predict and plan the principles is a pile of plums that

parse a phrace and predict a punctual plumage that plough in flight the open air. However I can say that he may if favour by almighty the one in all that rules beyond and brings yonder to render the blunder and rectify, to plunder the plumbage of the Universe. Masters for all beloved desciples and further of several sons for all his young ones but limited ones are best beloved by father's and blessed a special favour to pronounce a token in their carrier. Calm thyself to cross the call and convincing the comming that cures the criss and pluck the plums to pin in the para and plumage the plumes unto pumpkin. crissing grass cares the crop.

cropping crane the crop it-self
Cursing cock clues the clip
That clings the call a ringing self
Save the savings to severe the savior
That sell the savings of heavenly bliss
Say I am the saviors soul
And sing a song saying his hail

Paraphrase the clews and convince the cause to .... oneself and say another the comming is one but neither is known. More than any words can given an idea or neither words could utter better.

Yours
M.T.A.



C.V.V. (November '10).p65 Shreesai Graphics Proofs 14

C.V.V.
For Master.

Dictated by M.S.

.............

5 P.M.

Kumbakonam,
16-2-11.

The causal call

The conveyance... your attention in my personal perusal to pick the palatine that press your system to stimulate the stringent scource of sewing the centre that cell the supper to supply with sent to render a rich and alter a blunder and pick the plunder and punctuate your practice of picking the plumage by ploughing the path and persue the para that pick the picnic and parse the palatine plate. As a cock that seek the sight of a sentimental supper sights the sight that serve its supper, and suppose the supposed side and stimulates system.... strengthen and see......... the statement to render and venture the way to walk to the spot to surrender the solving soul. The molecules that make up the management of that Managere and undermine that blessed mines in its mind of higher ment but to mend that mind of minning ment as aforesaid could get the call of the calling ring to sound a sexual scource of some what good.

Summoning to solve that sliding salvation to ascender... and render the possible plight form the ready rendering service of the saving saviour at hand and sorting the system to its sort of solution.

I am your Master

M.T.A.

C.V.V.

For Master

Dictated by M.S.

For Master

The symbol given is to show a virdict of the versus in the verifying variations in the very object as the above said.

M.T.A.

9-10 A.M.

Kumbakonam,

16-2-11.

Alycone comming........

The question just applied is applicable only to the limit of our inner section but not to be let float in the public air. Who cooing cock could crape a trap but not to know the result perfect so stands our deforiaration.

Vol. 15

Secret

This subject is specially given to the Master of



C.V.V. (November '10).p65 Shreesai Graphics Proofs 15

F, Society...... to the pupil.... he being the desciple of .........

So, this is sl...... required to ....... by the follow ........... statements......... follow my ......... specially to the ........ and referred to above.

M.T.A.

..........

Kumbakonam,

13-1-11.

Master of my F, society

In this case I have given you here the subject you asked for ....... through your ...... for which I am glad to note ....... the inner section.......... instruction........ follow one ...... ....... The time ......instruction ........ instruct you such a long ......... as your quick ....... temper tender .......... all attention a side, so as to put this subject as a secret. The gloriousness loveliness.... the splendour ...... far beyond imagination has enormously been increased to show actual figures, and to make an experience your body too ...... to shine as ......... sun like for ..... illumining your own figure. Of the beautiful form, a ...... here no word ....... can teach ....... such inner notions, for mortal language and has no ........ terms in which ..... those radian ....... sphere ma.... be described... as to see the ..... force exertion requires here to make

experience by rendering your attention how sleep comes, and wakes you such a vek.... would be a ...... rate study..... itself, but ..... quite beyond ..... the powers.... any, but ... who, as y..... like it be already fa..... to dig beyond to find out in the same path. This atleast m.... be seen, such a body is no..... only much longer than that of ordinary man but also to find out colors by a sudden for which you give by me..... of material the matter,... ether etc. ..... arranged......... the structure... of the body..... Such a for..... can be util.......if you are considered yourself that you are expert in all, to be convinced within your mind, that no more additional enquiry is in the pocket to remain you, Such an enquiry to be put yourself that such a courageous spirit has come to you to bring such a force co... to consult..... your brain.... and to turn all works through that. The first caution in your method which you are going to attend to should be .... thorough how you feel sleepy. What matter affects you to go and lay down. The very same matter with the foundation of force which you have derived should be utilised to note what is the.... If you to find out that separation of figure which has erected as a centre in your body to cause, for all, it gives the finer intuitions to observe and to train up other one to obey all your orders. That is the principle of utilising



C.V.V. (November '10).p65 Shreesai Graphics Proofs 16

the forces, which I have said before to find out and examine the same produced figure. This is one way of finding the root of all. Secondly to utilise powers by means of centric, currents to change by the theory of forces which I have said as matter ether etc, If you to solve such a problem you will be able to recommend yourself to command the Astral figures in the nature and to obey for you in the times when you ask for it ; for which I thank you for your trainings, not to be quick but to be calmly moving with this subject to examine yourself first and then to learn all these to find out the actions of the Nature is principle how to act up.

This is required to knowledge how you feel sleep, with the physical body. But here, you will be put semi conscious and unconscious, So don't think these two but to work out with my instructions which I have stated here.

Yours

M.T.A.

Pupil S.S.

For Master.